జ. రుణాల అన్ని మంజూరులు మరియు పంపిణీ కేవలం కేంద్ర ప్రాంతంలో చేయబడుతుంది మరియు ఈ విధిలో ఒకరికంటే ఎక్కువ మంది వ్యక్తులు పాల్గొంటారు. అదనంగా, పంపిణీ కార్యక్రమం సునిశిత పర్యవేక్షణలో జరుగుతుంది.

ఝ. రుణ దరఖాస్తు యొక్క విధానము క్లిష్టంగా ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోబడతాయి మరియు ముందుగా నిర్ణయించబడిన సమయం ప్రకారం రుణ పంపిణీ చేయబడుతుంది.

(ii) రుణ ఒప్పందం / రుణ కార్డులో ప్రకటనలు

క. మైక్రోఫైనాన్స్ రుణ ఒప్పందంకి సంబంధించి బోర్డు ద్వారా ఆమోదించబడిన ప్రామాణిక ఫారం సంస్థ వద్ద ఉంటుంది. రుణ ఒప్పందం ప్రాథమికంగా స్థానిక భాషలో ఉంటుంది.

ఖ. రుణ ఒప్పందంలో, సంస్థ ఈ క్రింది వాటిని వెల్లడిస్తుంది:

- రుణం యొక్క అన్ని షరతులు మరియు నిబంధనలు,
- రుణ ధరలో కేవలం మూడు భాగాలు మాత్రమే ఉంటాయి, అవి వసూలు చేయబడే వడ్డీ, ప్రాసెసింగ్ ఛార్జీ మరియు ఇన్సూరెన్స్ ప్రీమియం (ఇందులో వాటికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ ఛార్జీలు కూడా ఉంటాయి)
- రుణగ్రహీత నుండి సెక్యూరిటీ డిపాజిట్ / మార్జిన్ సేకరించబడటం లేదు,
- రుణగ్రహీత ఒకటి కంటే ఎక్కువ ఎస్‌హెచ్‌జి/ జెఎల్‌జి సభ్యుడు అయి ఉండకూడదు,
- రుణ మంజూరు మరియు రీపేమెంట్ యొక్క మొదటి వాయిదా యొక్క బకాయి తేదీ మధ్య ఉన్న మారటోరియం వ్యవధి,
- రుణగ్రహీత సమాచారం యొక్క గోప్యత గౌరవించబడుతుంది అనే హామీ.

గ. రుణ కార్డ్ ఈ క్రింది వివరాలను ప్రతిబింబిస్తుంది:

- ఛార్జ్ చేయబడిన తుది వడ్డీ రేటుతో సహా ధరలపై సులభతరం చేయబడిన ఫ్యాక్ట్‌షీట్
- రుణంకు సంబంధించిన అన్ని ఇతర షరతులు మరియు నిబంధనలు,
- రుణగ్రహీతను తగిన విధంగా గుర్తించే సమాచారం,
- అందుకున్న వాయిదాలు మరియు తుది డిశ్చార్జ్‌తో సహా అన్ని రీపేమెంట్లకి సంబంధించి సంస్థ అందించిన రసీదులు,
- సంస్థ చేత ఏర్పాటు చేయబడిన ఫిర్యాదు పరిష్కార వ్యవస్థని మరియు నోడల్ అధికారి యొక్క పేరు మరియు సంప్రదింపు నంబర్‌ను రుణ కార్డు ప్రముఖంగా పేర్కొంటుంది,
- జారీ చేయబడిన నాన్-క్రెడిట్ ఉత్పత్తులు రుణగ్రహీతల పూర్తి సమ్మతితో ఉంటాయి మరియు ఫీజు నిర్మాణం రుణ కార్డులోనే తెలియజేయబడుతుంది,

